క్లుప్తంగా

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

ఇన్‌చార్జ్ డీఆర్డీఓ చంద్రమోహన్

సిద్దిపేటరూరల్: దివ్యాంగుల గుర్తింపు శిబిరమైన సదరం క్యాంపును అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి డీఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెలలో సదరం క్యాంపును ప్రతీ గురువారం వర్కింగ్ డే రోజు నిర్వహించనున్నట్లు తెలిపారు. 06, 13, 20, 27 తేదీల్లో సిద్దిపేట కోమటిచెరువు దగ్గరలో గల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి కేటాయించిన రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు హాజరు కావాలని సూచించారు. దీనికి హాజరు కావాల్సిన వారు దగ్గరలోని మీసేవ కేంద్రంలో ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ఫారమ్ ఏ నమోదు రసీదు, ఆధార్ కార్డు, ఫొటో, వైకల్యం ఫొటో, డాక్టర్ పరిశీలించిన నివేదికలను తీసుకొని రావాలని సూచించారు.

సన్మానం



రైతు శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న మోహన్

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ఆలయ అభివృద్ధికి 30 గుంటల స్థలాన్ని వితరణ చేసిన రైతు ఐలేని శ్రీనివాస్‌రెడ్డిని శనివారం బెజ్జంకిలో మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ నాయకుడు ఆరెపల్లె మోహన్ సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఏఎంసీ మాజీ చైర్మన్ బోనాల మల్లేశం, నాయకులు పోచయ్య, సుదర్శన్‌రెడ్డి, మోహన్, మల్లేశం, చెన్నారెడ్డి, అయిలయ్య, జగన్, మల్లారెడ్డి, భూమయ్య, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పండగలను సంతోషంగా జరుపుకోవాలి



నిత్యావసర సరుకులు అందిస్తున్న హుస్సేన్

మిరుదొడ్డి(దుబ్బాక): పండగలను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఉస్మానియా రిటైర్డ్ డాక్టర్ ఎండీ. సాహెబ్ హుస్సేన్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన మిరుదొడ్డితో పాటు కొండాపూర్, అందె, కాసులాబాద్‌లోని నిరుపేద కుటుంబాలకు శనివారం బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు, దుస్తులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిరుదొడ్డి మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఎండీ.జాకీర్ హుస్సేన్, నాయకులు ఎండీ.మౌలానా, జహంగీర్, జానీ, రఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింక్లర్ సెట్లు పంపిణీ

తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్ పాత్కుల లీలాదేవి శనివారం రైతులకు స్ప్రింక్లర్ సెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో దుబ్బాక నియోజకవర్గానికి 500 స్ప్రింక్లర్ సెట్లు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్ప్రింక్లర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పరశురాములు, హార్టీకల్చర్ అధికారి బాలాజీ, నాయకులు స్వామిగౌడ్, కుమార్, బాలేశ్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహుడి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న పండితులు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి తిరుక్కల్యాణోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. వేదమంత్రోచ్చారణల మధ్య శోభయమానంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని దీపాలంకరణలతో దేదీప్యమాణంగా తీర్చిదిద్దారు. పుణ్యాహవచనం, కలుశస్థాపన, అంకురార్పన, ధ్వజారోహణం నిర్వహించినట్లు అర్చకుడు మధుసూదనాచారి తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రాములు దంపతులు తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించారు. సర్పంచ్ మంజుల, ఎంపీపీ నిర్మల, ఎంపీటీసీ శారద, పాలకవర్గసభ్యులు జంటగా వేడుకల్లో పాల్గొన్నారు.

'హరివిల్లు' బాలల గీతా సంపుటి పుస్తకావిష్కరణ



పుస్తకాలను సర్పంచ్‌తో కలిసి ఆవిష్కరిస్తున్న విద్యార్థులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వేచరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు రాసిన 'హరివిల్లు' బాలల గీతా సంపుటిని శనివారం హెచ్ఎం కే.వీ.ఎస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ దుర్గయ్య ఆవిష్కరించారు. అనంతరం పది విద్యార్థులకు వీడ్కోలు పలికారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు

మిరుదొడ్డి(దుబ్బాక): చిరుధాన్యాల అవశ్యకతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ గజ్జెల సాయిలు అన్నారు. మండల పరిధిలోని అల్వాల రైతువేదిక భవన్‌లో పోషణ పక్షం సెక్టార్ లెవల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ, సర్పంచ్ కిష్టయ్య, ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి, పోషణ్ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటప్రసాద్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాకార్యకర్తలు, విద్యార్థులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): పోషకాహారాలు తీసుకోవడంతో వ్యాధుల నుంచి దూరమై ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని విఠలాపూర్ రైతు వేదికలో సెక్టార్ స్థాయి పోషణ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చే ఆరోగ్యలక్ష్మి, ఒక్కపూట భోజనం, పాలు, గుడ్లు, పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్తహీనతను నివారించేందుకు ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించి ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, ఎంపీటీసీ సరిత, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు, చిన్నారులకు బరువులు తీశారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మన పూర్వీకుల ఆహారపు అలవాట్లు, వారి జీవనశైలి మళ్లీ మొదలవుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ జయమ్మ అన్నారు. శనివారం అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుదేష్ణ, పంచాయతీ కార్యదర్శి గుగులోతు మోహన్ నాయక్, పోషణ్ అభియాన్ బ్లాక్ కో–ఆర్డినేటర్ కిరణ్, సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



మిరుదొడ్డి(దుబ్బాక): చిరుధాన్యాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చిరుధాన్యాలతో ఆరోగ్యం మెరుగు

మద్దూరు(హుస్నాబాద్): చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత అన్నారు. శనివారం మండలంలోని గాగ్గిళ్లాపూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.

కొండపాక(గజ్వేల్): చిరుధాన్యాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని సర్పంచ్ కోల శ్రీనివాస్ పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ఆవశ్యకతపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగర్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగపురి శివారు గండికుంటలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండమీది సంతోషి, సీడీపీఓ శారద, సూపర్‌వైజర్ నాగమణి, బ్లాక్ కో–ఆర్డినేటర్ కనకరాజు, అంగన్‌వాడీటీచర్లు రాధ, కనకమ్మ, మంజుల, వెంకటలక్ష్మి, జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): కట్కూర్‌లో..



చేర్యాల(సిద్దిపేట): పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఎంపీపీ కరుణాకర్

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేటరూరల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ సూచించారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలోని ఆర్.డీ.ఎఫ్.మాటిండ్ల పాఠశాలలో 24వ వార్షికోత్సవాలకు జెడ్పీ చైర్‌పర్సన్ హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. చిన్నతనం నుంచే మంచి అలవాట్లు, క్రీడలు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, మన తెలంగాణలోని అన్ని కలలను చాలా అద్భుతంగా చూపించినందుకు గాను విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమల్లు, నాయకులు ఎల్లారెడ్డి, మాటిండ్ల సర్పంచ్ కొంగరి నారాయణ, సహకార కమిటీ చైర్మన్ రామచంద్రం, పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

మహా పుణ్యక్షేత్రంగా వేంకటేశ్వరస్వామి ఆలయం

టీటీడీ బోర్డ్ మెంబర్ మొరంశెట్టి రాములు

దుబ్బాక: పట్టణంలోని బాలాజీ ఆలయం రాష్ట్రంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా విరజిల్లుతోందని టీటీడీ బోర్డ్ మెంబర్ మొరంశెట్టి రాములు అన్నారు. శనివారం పట్టణంలోని బాలాజీ ఆలయంలో మొరంశెట్టి రాములు దంపతులు, కుటుంబసభ్యులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు లక్ష్మినర్సింహాచార్యుల మంత్రోచ్చారణల మధ్య సుదర్శన హోమం, పద్మావతి సమేత వేంకటేశ్వరుడి కల్యాణం, వకులదేవి పూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తమ కుటుంబ సభ్యుడు జగన్‌మోహన్ త్రండి పేరుపై ఆలయాలకి గోవును దానం చేశాడు. ఆలయ అభివృద్ధికి టీటీడీ బోర్డు నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో బాలాజీ ఆలయ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, ఆలయ బాధ్యులు చింత నాగేందర్, శ్రీనివాస్, తదితరులున్నారు.



సుదర్శన హోమం నిర్వహిస్తున్న మొరంశెట్టి రాములు, కుటుంబ సభ్యులు

ఏప్రిల్‌ను మహనీయుల మాసంగా జరుపుకోవాలి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

మిరుదొడ్డి(దుబ్బాక): ఏప్రిల్‌ను పూల్ నెల కాకుండా మహనీయుల మాసంగా జరుపుకోవాలని డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న డా.అంబేడ్కర్ విగ్రహావిష్కరణతో పాటు సచివాలయానికి అంబేడ్కర్ నామకరణం చేస్తున్న సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 4న జరిగే స్వాగత మహాసభ కరపత్రాలను మండల పరిధిలోని లింగుపల్లిలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ రూపం అణగారిన వర్గాలకు ఒక ఆత్మగౌరవంగా నిలుస్తుందన్నారు. ఏప్రిల్ నెలలో మహనీయులైన బాబుజగ్జీవన్‌రామ్, అంబేడ్కర్, మహాత్మా జ్యోతీరావుపూలే, కొమురంభీమ్‌ల జయంతుల నెలగా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను జరిపి వారి సేవా స్ఫూర్తిని గ్రామ గ్రామాన చాటాలని కోరారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు కిరణ్, బాల్‌నర్సు, రవి, లింగం పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ఆయుష్ కృషి

ఆయుష్ విభాగం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్



మాట్లాడుతున్న డాక్టర్ రవినాయక్

కొండపాక(గజ్వేల్): ఆరోగ్య సంరక్షణకు ఆయుష్ విభాగం కృషి చేస్తుందని ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మర్పడ్గ, రాంపల్లి గ్రామాల్లో సిద్దిపేట డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 4, 7 వలంటీర్ల విభాగం శనివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఆయుష్ వైద్యశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పార్థసారథి ఆధ్వర్యంలో 25 మంది వైద్య నిపుణులతో 362 మందికి రక్త, బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించి హోమియో మందులను అందజేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ.. హోమియో చికిత్స విధానం అనేక వ్యాధులకు శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. ప్రభుత్వ హోమియో కళాశాల జాతీయ సేవా పథకం సహకారంతో సిద్దిపేట కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా యూనిట్ క్యాంప్‌ల నిర్వహణలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తోందన్నారు. వైద్య విధానాల ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆయుష్ విభాగం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఏమల్ల రజిత, చిటుకుల లత, ఎంపీటీసీ అంజనేయులు, వైద్యులు ప్రీతం, సంగీతం, గౌతమీప్రియ, ప్రసాద్, లెక్చరర్లు అయోధ్యరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ చెప్పెల హరినాథశర్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు, పల్లవి, రాణి, చక్రవర్తి, నాయకులు సురేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, రవి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కక్షపూరిత చర్యలను మానుకోవాలి

టీపీసీసీ రాష్ట్ర అధికారి ప్రతినిధి పూజల హరికృష్ణ

సిద్దిపేటరూరల్: రాహుల్ గాంధీపై బీజేపీ చూపిస్తున్న కక్షపూరిత చర్యలను మానుకోవాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీపై అనర్హత వేటును ఎత్తివేయాలని బీజేపీని డిమాండ్ చేస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, నిత్యావసర సరుకుల ధరలు,గ్యాస్ ధరలు పెంచి ప్రజలను నిలువునా ముంచేస్తున్నారన్నారు. ఈనెల 3 నుంచి 15వ తేదీ వరకు సత్యాగ్రహ పేరుతో రాహుల్‌పై వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేపడతామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టంకట్టి బీజేపీని గద్దెదించనున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కన్వీనర్ బాబేష్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ యాదగిరి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శివకుమార్, నాయకులు కనకయ్య, రాజేశంగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మహిపాల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరికృష్ణ

ఘనంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని రాంపూర్‌లో గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఐదురోజుల పాటు జరగనున్న కల్యాణోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. భద్రాచలంలో సీతారాముల కల్యాణం తర్వాత రెండోరోజు రాంపూర్‌లో వేడుకలు నిర్వహించడం వందల సంవత్సరాల నుంచి ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు సీతారాముల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి భద్రాద్రి రామయ్య ఆలయం నుంచి తెచ్చిన అక్షింతలతో వైభవంగా స్వామివారి కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. కల్యాణానికి చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ అనగోని లక్ష్మి, ఎంపీటీసీ నితీన్‌కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

సిద్దిపేటరూరల్: రెండో విడత గొర్రెల పంపిణీ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పనితీరుపై హైదరాబాద్ నుంచి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు శాంతికుమారిలు శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రెండో విడత గొర్రెల పంపిణీ, కంటివెలుగు, ఆరోగ్య మహిళా కేంద్రాలు, డబుల్ ఇళ్ల పంపిణీ వంటి వాటికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేశ్

హుస్నాబాద్: స్మార్ట్ మొబైల్ ఫోన్లకు అపరిచిత నంబర్ల నుంచి వచ్చే ఓటీపీలతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పలువురికి సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేశ్ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లు, మొబైల్ ఫోన్లకు వచ్చే మోసపూరితమైన మెసేజ్‌లపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఓటీపీలను మొబైల్ ఫోన్లకు పంపించి, ఆ ఓటీపీ ద్వారా మన బ్యాంక్ అకౌంట్‌లోని డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, స్మార్ట్ మొబైల్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీల ద్వారా ఎవరైనా బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కోల్పోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలిపితే కోల్పోయిన డబ్బును రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

కొండపాక(గజ్వేల్): ఈ నెల 3వ తేదీ నుంచి జరగనున్న పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో దుద్దెడ హైస్కూల్, కొండపాక బాలుర హైస్కూల్, కొండపాక మోడల్ స్కూల్, కుకునూరుపల్లి హైస్కూల్ 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో వసతులను శనివారం ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పరీక్ష గదుల్లో లైటింగ్ విధానం, ఫర్నీచర్ ఏర్పాటు, మంచి నీటి వసతి, వైద్య యూనిట్ గదుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయం కంటే 15 నిమిషాలు ముందుండాలన్నారు. పరీక్షల నిర్వహణకు నలుగురు ఛీఫ్ సూపరింటెండెంట్, నలుగురు డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, 40 మంది ఇన్విజిలెటర్లను నియామకం చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిసేలా చూసుకోవాలని నిర్వహణ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దుద్దెడలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

అధికారమే లక్ష్యంగా పనిచేయండి

బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఉషా బాజ్ పాయ్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రధాని నేతృత్వంలో భారత్ విశ్వగురు స్థానంలో నిలువబోతోందని, రానున్న రోజుల్లో ప్రపంచానికి పెద్దన్నగా మన దేశం నిలుస్తుందని బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఉషా బాజ్‌పాయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రవాస్‌లో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లాలో ఉషా బాజ్‌పాయ్ పర్యటించారు. అంతకుముందు ఉషా బాజ్‌పాయ్‌కు సిద్దిపేట మహిళా మోర్చా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, మహిళలకు అందిస్తున్న భరోసాపై గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ అధికారం లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గాడిపల్లి అరుణారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు తోకల ఉమారాణి, జిల్లా నాయకురాలు స్వరూప, లక్ష్మి, విజయ, భాగ్య, ఇంద్రాణి, స్వప్న, లతరెడ్డి, సుగుణ, వినోద, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉషా బాజ్‌పాయ్

అభాగ్యులకు చేయూత



ఆర్థికసాయం అందిస్తున్న నిఖిత

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు బెంగుళూరు సాఫ్ట్ వేర్ ఉద్యోగి నిఖిత శ్రీసాయి చేయూతగా నిలిచింది. శనివారం అభయజ్యోతి విద్యారులకు భోజనం పెట్టి తనవంతు సహాయంగా రూ.10వేలు అందించారు. కార్యక్రమంలో అభయజ్యోతి ప్రిన్సిపాల్ జోజి, ఇందూరు కళాశాల ప్రతినిధి రఘు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీఎస్‌యూ కృషి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం(ఏబీవీఎస్‌యూ)కృషి చేస్తుందని ఏబీవీఎస్‌యూ నాయకుడు రాజు అన్నారు. ఏబీవీఎస్‌యూ 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని సంఘ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీఎస్‌యూ నాయకులు కృష్ణ, సాయి కుమార్, శివ, ఆదిత్య పాల్గొన్నారు.

◆ **నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

గజ్వేల్‌రూరల్: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం అందజేశారు.

◆ **బాధిత కుటుంబానికి చేయూత**

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దమ్మక్కపల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గుమ్మడిదల కిషన్ కుటుంబానికి జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ డబ్బులు వృథా కాకుండా మృతుడి కూతురు కల్యాణి పేరుపై సుకన్య సంమృద్ధి యోజన పథకంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాన్ని శనివారం కుటుంబీకులకు అందించారు.

◆ **ఆర్థికసాయం అందజేత**

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లగొని అంజయ్య కుటుంబానికి ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ తరఫున బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పరశురాములు, ప్రభాకర్, మల్లేశం, అజయ్, గోపి, బీజేపీ నాయకులు మల్లేశం, స్వామి, శ్రీనివాస్, సదానందం, లింగం, రాములు, మహేశ్, రాజు తదితరులు ఉన్నారు.

◆ **చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం**

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని మునిగడపలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న బాలకిషన్, మల్లేశంలను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌లక్ష్మిఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు హరి, మల్లేశం పాల్గొన్నారు.

◆ **అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి సహకరించాలి**

గజ్వేల్‌రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి సహకరించాలని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గిరిపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారనే సమాచారంతో శనివారం అక్కడకు చేరుకొని గ్రామ సర్పంచ్‌తో చర్చించారు. అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ ప్రాంతంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, నాయకులు కృష్ణ, కిష్టయ్య, రాములు, సత్యనారాయణ, బాల్‌నర్సయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, కుమార్, మాలమహానాడు నాయకులు శ్రీను, డీబీఎఫ్ నాయకులు స్వామి, కల్పన పాల్గొన్నారు.

◆ **రేపటి నుంచి ప్రాక్టికల్స్**

సిద్దిపేటఎడ్యుకేషన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదువుతున్న 1వ, 3వ సెమిస్టర్ సైన్స్ విద్యార్థులకు ఈనెల 3 నుంచి ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ భవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు కళాశాల గుర్తింపు కార్డుతో పాటు హాల్‌టికెట్‌ను వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా 2, 4, 6వ సెమిస్టర్ల విద్యార్థులకు ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు ఉంటాయని విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 7382929615 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

◆ **రికార్డుల పరిశీలన**

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిషత్ నిధుల వినియోగ రికార్డులను శనివారం సమాచార హక్కు చట్టం కార్యకర్తలు, మాజీ సైనికుడు శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. మద్దూరు మండల పరిషత్ నిధుల సంబంధించిన 2019–23 రికార్డులను అందించాలని, వాటిని తనిఖీ చేసే అవకాశం కల్పించాలని గత నెల 6న సమాచార హక్కు చట్టం ప్రకారం ఎంపీడీవో శ్రీనివాస్‌ను కోరగా 2019–22 సంబంధించిన రికార్డులను పరిశీలన నిమిత్తం అందించారు. సమాచార హక్కు చట్టం కార్యకర్తలు, శ్రీనివాస్‌రెడ్డిలు రికార్డులను పరిశీలించారు. మిగితా రికార్డులను 3, 4వ తేదీన పరిశీలించనున్నట్లు వారు తెలిపారు.

◆ **అర్హులకు డబుల్ ఇళ్లు కేటాయించాలి**

గజ్వేల్‌రూరల్: అర్హులకు డబుల్ ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని డబుల్ ఇళ్ల సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలకు లబ్ధిదారులతో కలసి వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రంగారెడ్డి, లబ్ధిదారులు నర్సింలు, వెంకటేశ్, సంపత్, కవిత, యాదగిరి, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.